


"మిమ్మల్ని చూస్తుంటే ఆ పిల్లని తీసుకుని ముద్దులాడేట్టు వున్నారే"

మౌనంగానే నవ్వాడు రాజు – దూరంగా తల్లి పక్కన ఇసుకలో ఆడుకుంటూన్న పాపని లాలనగా చూస్తూ.

"మీకు చిన్నపిల్లలంటే అంత ఇష్టమెందుకో కొంచెం చెబుదురూ - బుద్ధ విగ్రహంలా కూచుని ఆ అల్లరి, పాపని చూస్తూ కూచోక"

సుధవైపు తిరిగాడు రాజు. "నువ్వంటే ఎందుకంత ఇష్టమో చెప్పగలిగానా, పిల్లలంటే ఎందుకంత మమతో చెప్పడానికి?"

విశాలమైన ఆమె కళ్ళు బరువుగా వాలాయి. చెక్కిళ్ళలో అరుణిమ అలుముకుంది. కాసేపటికి సర్దుకుని, కంట కొస నుండి చూసింది.

అతని గాంభీర్యం చూసి ఆమెకు నవ్వొచ్చింది.

"ఆ నీ వాలుకళ్ళు చూసి నీ వెంట తిరుగుతున్నాను అని చెప్పకూడదా?- నీలో ఆ మాత్రం 'రొమాన్స్' లేకపోతే ఎలా?" అంది గల గలా నవ్వుతూ.

ఆమె ధోరణికి అలవాటు పడిన అతనికే నవ్వొచ్చింది.

"ఆ మాత్రం 'రొమాన్స్' చేతనయిన వాడినయితే, ఎన్నాళ్ళనుంచో నీతో చెప్పాలనుకుంటున్నది ఇలా చెప్ప లేకుండా వుందునా?"

అతని నిజాయితీ అర్థమైనా పోల్చుకోనట్టే నటించింది.

"అదికాస్త అడిగి ఔననిపించుకున్న తర్వాత 'రొమాన్స్' కాస్త చల్లారి పోతుందటగా? అని విజ్ఞులన్నారులే" అంది తేలిగ్గా నవ్వుతూ.

ఇంటికి తిరిగి వెళ్తూ రాజు ఉన్నట్టుండి మొదటిసారిగా ఆమె చేతులు తన చేతుల్లోకి తీసుకున్నాడు.

అతని వదనంలో నిలిచిన నిశ్చయానికి ఆమె విచలితురాలైంది.

"నీ కభ్యంతరం లేకపోతే..."

"నా కభ్యంతరం లేదని నీకు తెలీదా ...? కాని ఇది చాల లోతుగా వేళ్ళు పాతుకున్న ... సున్నితమైన విషయం; మనం వున్న పరి... కొంచెం మనసులో వుంచుకోవాలి. ... వాళ్ళ ఆశలను ఆచారాలను...

సున్నితంగా నడుచుకోవాలి. నీ మీద నాకు విశ్వాసం వుంది. నీకు తెలీని విషయం చెప్పడంలేదు" అంది సుధ మృదువుగా తన చేతులు విడిపించుకుంటూ.

"అనుకోని పరిణామాలు అతి స్వల్ప కాలంలో వస్తున్నాయి. మన చుట్టూ వున్న మనకు కావలసిన వ్యక్తులు వారు పుట్టి పెరిగి, జీవిస్తున్న వాతావరణంనుండి విడివడి ఆలోచించడం కష్టమేనేమో! మా వాళ్ళకి సంగతులు చెప్తాను. కాదనరనే నా నమ్మకం. రేపే మా వూరు వెళ్తాను" అంటూ వెళ్ళాడు రాజా.


ఆమె తన చేతులు చూసుకుని సిగ్గు పడింది. ఆ రాత్రి ఆమె మనసులో ఎన్నో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

రాజా మనసు తనకు తెలుసు. అంత కన్న ఎక్కువగా అతని ఆలోచనా క్రమం తెలుసు. అతని వ్యక్తిత్వం తెలుసు. పెద్ద పెద్ద విషయాలు మాట్లాడడు. ఆదర్శం కోసమని కుప్పిగంతులు వేసి తన సాహచర్యం కోరడంలేదు. అసలు ఆశయాలు సంఘం వాటి జోలికి పోయి కబుర్లు చెప్పడు. అయినా అతని నిండు హృదయంలో నిండిన విలక్షణమైన ప్రకృతి తనకు అనుభవమే. అతని ద్వారా అతని కుటుంబం, తల్లిదండ్రులు ఆలోచనా క్రమం తను విన్నది. చదువుకొని ఉద్యోగం చేసే కోడలంటే వారికున్న అభిప్రాయాలు తెలుసును, కాని అతడు మరీ పట్టుబడితే, తమ'అడ్డు' తాత్కాలికంగా తొలగించి అతని కోరిక కాదనక పోవచ్చు! కాని ఆ 'అడ్డు' తామిద్దరూ ఒకటైన తర్వాత కూడా నిలిచి, ఛేదింపలేని అడ్డుతెరలు ఆసాంతం మిగిలితే, అతడు ముందు ముందు ఏనాడైనా, తను చేసింది 'ఒప్పా?' అని ఆలోచిస్తే, తనకు బాధకాదా?! ఆ బాధ స్త్రీ సహజమైన ఓర్పుతో తాను ఇముడ్చుకోగలదా? అసలు ఇముడ్చుకోవాలా? అసలు ఆ ఓర్పు తనలో వుందా? తనని వాళ్ళు వాళ్ళు 'దూరంగా' చూస్తే తన తప్పు లేకపోయినా వ్యధా భరితమయిన జీవితం గడపాలేమో! అది త్యాగమనిపించుకుంటుందా?

ఏమో! తనకి 'త్యాగం, సహనం' ఈ పెద్ద మాటల అర్థం అంతగా తెలియదు.

ఆలోచనల నుండి తప్పించుకోడానికి 'సుమిత్ర'కు ఉత్తరం రాస్తూ కూర్చుంది.

చివరన వ్రాసింది " ఈ మధ్య 'రాజా' గురించి ఏం రాయలేదని రాశావు - ఏం వ్రాయను? అంతా మామూలే - అలా కాదులే. ఈ రోజు కొంచెం తేడా కనిపించింది. ఎందుకయినా మంచిదని కొంచెం హితోపదేశం చేశానులే. మన కుటుంబాల ఆలోచనలు కూడా కొంచెం మననం చేసుకుని నిర్ణయిస్తే




మంచిదని చెప్పాను.

నువ్వు మరీ చిలిపిగా రాశావు - అతను చాలా బుద్ధిమంతుడు తెలుసా? మీ శ్రీవారిలా అద్భుతంగా 'కోర్టింగ్' చేయలేడనుకో. మీలాగా పెళ్ళికి ముందే ఫొటోలు, బీచి షికార్లు, పిక్నిక్స్ - మాకివేం లేవు. నేను కూడా చాలా కుదురైన పిల్లని - నువ్వే మనుకుంటున్నావో కాని నువ్వు వూహించినంత రసవత్తరఘట్టాల్లోకి దిగలేదులే.

ఇదిగో చెప్తున్నాను - నువ్వు చిలిపిగా వ్రాయడం మానేయక పోతే నాకు చాలా సిగ్గుగా ఇబ్బందిగా వుంటుంది. నేను పెళ్ళి కాని బుద్ధిమంతురాలైన పిల్లనని జ్ఞాపకముంచుకొని వ్రాయి."

పన్నెండవ రోజున సుమిత్ర జవాబు చదువుకొని నవ్వుకుంది. "పెద్ద 'సుమతి' కబుర్లు నా దగ్గర తీసెయ్! నువ్వెంత దాద్దామనుకున్నా మీ 'రాజా'గారి మీద నువ్వు పెంచుకుంటూన్న మమతలు నీ ఉత్తరంలో గుబాళించాయిలే! ఆరోజున కొంచెం మారి ఏదో చేసేడన్నావు. అది కొంచెం చెబుదూ... విని ఆనందిస్తాను. దాచుకుంటే ఊరుకునేది లేదు. నాకొక్కసారి నీ దగ్గర కొచ్చి, నువ్వు ఆ రాజాగారి గురించి ఆలోచిస్తూంటే, ఎరుపెక్కిన ఆ చెక్కిళ్ళు చూసి నీ సంగతి తెలిసిందని ఉడికించాలని వుంది ఎలాగూ నీ ఊహ తెలుస్తోంది. కనుక ఓ అమృతంగారూ - కాస్త యికనైనా 'ఆయన గారు' అని వ్రాయడం, అనడం అలవాటు చేసేసుకో ఇప్పట్నించీ"

'అల్లరి పిల్ల' అనుకుంది సుధ ఉత్తరం పూర్తిచేసి.

రాజా ఇంటికొచ్చి తన ఉద్దేశం చెప్పాడు. తండ్రి అంతావిని, ఏం మాట్లాడక, చివరన మాత్రం 'నీ ఇష్టం' అన్నాడు. ఆ అనడం ఆయన మనస్ఫూర్తిగా అనలేదని అనిపించింది రాజాకు. తల్లి మాత్రం బయట పడిపోయింది.

"మన దగ్గరవాళ్ళల్లో పిల్లలు లేరనా ఆ సంబంధం? అయినా అంత చదువుకుని ఉద్యోగం చేస్తున్న పిల్లతో నువ్వు సుఖపడతావన్న నమ్మకం నాకు లేదు."

రాజా విడమరచి చెప్పబోయాడు తల్లికి "మీరు ఊహించనైనా ఊహించని మార్పులు పదిసంవత్సరాలలో వచ్చాయి. ఈపరిస్థితుల్లో కాదనలేము. చదువు కోక పోవడమే సుఖం ప్రసాదించే లక్షణమైతే మన అత్తయ్యసంసారం ఈ నాడింత ఊబిలో ఉండేదా? ఉద్యోగం చేయడమే తప్పయితే ఆడపిల్లల్ని చదివించడ మెందుకు? చెల్లాయి కాలేజీలో చేరలేదా? అది పుట్టినప్పుడు అది కాలేజీలో చదువుతుందని నీకు తెలిస్తే. నీకారోజు 'ఫిట్సు' వచ్చినంత పని అయివుండేది. ఈ రోజున 'మా అమ్మాయి కాలేజిలో చదువుతోందని', నీవే చెప్తున్నావు. దేశంలో వచ్చిన మార్పుల్ని కాదనడం మూర్ఖత్వమే అవుతుందమ్మా!"

"పాప" చదవడం వేరు. అయినా ఈ ఏడు దాని పెళ్ళి చేసేస్తాము. పైగా నాకు దాన్ని 'బి.ఏ.' లో చేర్పించడం సుతారామూ ఇష్టంలేక పోయినా మీనాన్నే చేర్పించారు" అంది ఆవిడ తన 'అడ్డు' కొనసాగిస్తూ.

"పిల్లల సుఖం కోరేమీరు. వాళ్ళ ఊహల్ని మన్నించలేనప్పుడు, మాకూ మీకూ బాధే మిగులుతుంది. నే చేసుకున్న నిర్ణయం మంచిదనే నా నమ్మకం"

అప్పటిదాకా ఊరుకున్న తండ్రి "వాడి మాట నువ్వెందుకు కాదనాలి? వాడికన్నీ

తెలుసు. ముందు వచ్చే విషయాలు వాడికే అన్నీ తెలియజేస్తాయి. నువ్వు కాదనకు" అన్నాడు.

ఆవిడ రెండు రోజులు మంతనాలు సాగించి చివరకు ఒప్పుకుంది.

తిరిగి వచ్చిన రాజా సుధతో అన్నీ చెప్పి, "మనం సుఖంగా ఉండగలమనే నమ్మకం నాకు వుంది. నామీద నమ్మకం వుంటే, నా కోరిక పాటించి, నాతో జీవితం పంచుకునేందుకు నువ్వు అంగీకరిస్తే నేను చాలా అదృష్టవంతుణ్ణి" అన్నప్పుడు ఆమెలో మధురమైన వివశత్వం అలముకొంది.

ఆ రాత్రి ఆమె ఆలోచనలు వింతగా సాగాయి.

.....ముందు రాబోయే జీవితం. రాజాకు తన మీద వున్న అప్యాయత, తనిపై తను పెంచుకున్న మమతలూ - అన్నీ దివ్యానుభూతిని కలిగిస్తున్నాయి. ఏని ఎక్కడో దూరంగా, నల్లని చారలా, ఓ అనుమానం ఆమె ఆలోచనల్లో దూరంగా వుంది. తన రాజా ఆ నల్లని, చీకటిలాంటి ఆలోచనలు దరికి రానీయకుండా ఎత్తున వుండడు? చదువుకొని ఉద్యోగం చేస్తున్న అమ్మాయిల చుట్టూ తమాషాగా అల్లబడే సాలెగూడలాంటి కథలు చుట్టూ వున్న వాళ్ళకి సరదా అయినా, అనుభవించే వ్యక్తులబాధ అర్థం చేసుకోగల దెంతమంది? తన 'భర్త'గా రాజా ఇప్పటిలాగా తిన్నగా, సూటిగా చూడగలడ?

తనకు చిన్నప్పటినుంచి అలవాటైన చలాకీతనం, తను గ్రహించేలోపున తన కెంత వ్యధ కలుగజేసింది! అప్పటికి సుమిత్ర తనని మందలిస్తూనే వుండేది. తను ఆనర్సు చదువుతూండగా, మిత్రులనుకునే వ్యక్తులు రాసిన ప్రేమలేఖల కెనకాల వున్న 'బోలుతనం' తనెనెంత గాయ పరచింది!

చదువు అయిపోయి, ఉద్యోగంలో చేరిన తర్వాత మెల్లిగా అన్నీ తెలిశాయి. తనతో కాలేజిలో పని చేస్తున్న శర్మ ఎంతో మర్యాదగా మొదటి నుండి ప్రవర్తిస్తూ, ఇంటికి భోజనానికి పిలిచి, ఉన్నట్టుండి ఆ రాత్రి చేయిపట్టుకున్నప్పుడు - తను మగవాళ్ళతో స్నేహంగా వుండడమే 'తప్పు' అని వితర్కించుకొంది. ఆనాడు తన అసమ్మతిని తెలుసుకొని అతనీ నాటికీ కక్షగా వున్నాడు. ఆ తర్వాత ముఖతా మర్యాద కనబరుస్తూ, తన వెనుకనే మీద ఎన్నో కట్టుకథలు ప్రచారంలోకి తీసుకొచ్చాడు. మళ్ళీ అతని భార్య ఎంతో సంస్కారం వున్నవ్యక్తి. తనతో ఎంతో ఆహ్లాదంగా మాట్లేడేది. శర్మలాంటి వ్యక్తుల్ని తలుచుకున్నప్పుడు, తనకేమో ధైర్యం చాలడం లేదు.

ఇవన్నీ రాజాతో చెప్పాలనీ, తన ఉద్యోగ విషయం, ఇతరత్రా తన స్నేహితుల విషయం - అన్నీ చెప్పాలనీ ఆమె యెంతగా అనుకున్నా అతడు ఆమెను ఏనాడూ చెప్పనీయలేదు.

"ఇవన్నీ అనవసరం. చెప్పాలని వుంటే పెళ్ళయిన తర్వాత వంటరిగా చెబుదూ గానిలే. ప్రస్తుతం కాస్త నిన్ను తీరిగ్గా చూడనివ్వు" అనేవాడు.

పెళ్ళికి వచ్చిన సుమిత్రతో, "కాస్త ఆటికరీత్యా చేస్తే మంచిదని మానాన్నగారి చేత అడిగించాను. ఆ విషయంగా మామగారికి చాలా ఉపశమనగా వుంది" అంది సుధ.

సుమిత్ర చేసే వేళాకోళానికి చిన్న పిల్లలా సిగ్గుపడింది సుధ.

అడక్కపోయినా ఆడపడుచుకు, తనకూ లాంఛనాలు యిచ్చిన ఆడపెళ్ళివారి మీద గౌరవం కుదిరింది రాజా తల్లికి.

పెళ్లి అయ్యాక "మా బొంబాయి రండి హనీమూన్ కి" అని ఆహ్వానించింది సుమిత్ర.

'వస్తాంలే. ఇప్పుడు కాదు - కాలేజీకి సెలవిచ్చాక" అంది సుధ.

"అవునులే, బొంబాయి ఎందుకు వస్తావులే! నీ కసలు ఆయనగారితో జనంలేని ఏ నందనోద్యానవనంలోనో దూరానో, మమ్మల్నందర్నీ మరచిపోవాలని వుంది. మమ్మల్ని ఆయనగారి ధ్యాసలో ఓ రెండు నెలలు మర్చిపోయినా, ఆతర్వాతైనా ఓ ఉత్తరం రాయి."

సుమిత్ర చెప్పినట్టుగానే ఆమె 'రాజా' సాహచర్యంలో సాన్నిహిత్యంలో మధురమైన, సుందరమైన కలలాటి ఆ మత్తులో ఉండిపోయింది. పదారునెలలు ఆ మత్తులో గడిచిపోయాయి. అయినా కొత్తసంసారంలో, అందులో ఇద్దరూ ఉద్యోగాలు చేసుకునే సంసారంలో వచ్చే యిబ్బందుల్ని సుధ ఒడుపుగా పరిష్కరించి వేసింది. పొద్దుట హోటల్ నుండి కారియర్ వస్తుంది. రాత్రి మాత్రం రాజా వద్దని చెప్పినా వినకుండా, సుధ వండుతోంది. సాయంత్రం వీళ్ళు వచ్చేటప్పటికి పనిమనిషి కాఫీ కాచి ఫ్లాస్కులో పోస్తుంది.

ఆరు నెలలు గడిచాయి.

... ఆ రోజు సాయంత్రం సుధ ఎంత తొందరగా వద్దామనుకున్నా వీలులేక పోయింది. తోటిఉద్యోగులు, శిష్యుల బృందం ఆ 'ఫంక్షన్'కి ఆపేశారు. అసలు ఆరోజు రాజా పిక్చరుకి వెళ్దామన్నాడు. 'పాపం' రాజా వచ్చేసి ఎంతసేపయిందో!' అనుకుంటూ, సుధ ఇంట్లో అడుగుపెట్టింది ఆరున్నరకు.

రాజా బట్టలైనా మార్చుకోకుండా పక్క వేళ్ళాడుతూన్న 'టై'తో చెదిరిన జుట్టుతో, సోఫాలో కళ్ళు మూసుకున్నాడు.

అతని నుదురు మృదువుగా స్పృశిస్తూ "తల నొప్పిగా వుందా"? అంది.

కళ్ళు తెరిచి రాజా 'ఊ' అన్నాడు.

ఆ కళ్ళు తెరిచి మూయడంలో, ఆ చూపులో కనబడిన విసుగుదలకు సుధ ఆశ్చర్యపోయింది.

"కాఫీ తాగారా?"

"లేదు" ఈసారి ఆ కంఠధ్వనిలోని చిరాకు ఆమెకు నచ్చలేదు.


ఫ్లాస్కులోని కాఫీపోసి ఇస్తూ "అనుకోకుండా 'ఫంక్షన్'కి ఉండి పోవాల్సి వచ్చింది" అంది సుధ.

అతను మాట్లాడలేదు. అతని ముభావం ఆమెకు బాధ అనిపించింది.

తన సంగతి తెలిసుండీ, తన స్వంతం చేసుకున్నాడనుకున్న రాజా ఈనాటి ప్రవర్తన ఆమెకు కొత్తగా, ఎంతో కొత్తగా వుంది.

పెరట్లోకి వెళ్ళి "నేనాలస్యంగా వచ్చాను కదా అయ్యగారికి కాఫీ ఇవ్వలేదేం?" అంది పనిమనిషితో.

"ఇవ్వబోతే వద్దన్నారమ్మా"



లోపలికి వచ్చేసరికి రాజా కా తాగి మళ్ళా కళ్ళు మూసుకు కూచున్నాడు.

అతని ప్రవర్తన ఆమెకు చిం కనిపించింది. అనుకున్న సమయానికి రాలే పోయింది. నిజమే కాని అనుకోని పరిస్థితుల వచ్చినపుడు తను మాత్రం ఏం చేయగల ు? మొన్న సాయంత్రం పిక్చర్‌కు వెళదా ంటే, తను సాయంత్రాని కంతా 'రెడీ' అం ుతే, ఆయన రాత్రి తొమ్మిదింటికి రాలేదా ఆరోజు తానిలాగే భీష్మించిందా? ఇంతలో తేలిపోతారేమిటో ఈ మగవాళ్లు

"అనుకోకుండా ఆలస్యమ యింది. లేచి స్నానం చేసి బట్టలు మార్చుక ండి"

అతను స్నానం చేసి వ ్చి తర్వాత అమృతాంజనం రాస్తూ "ఈ రో జా నేనిస్తేకాని కాఫీ తాగకూడదని వ్రతం ట్టారేమిటి?" అంది అతని మౌనాన్ని భరించ లేక.

"అబ్బే, లేదే" అన్నాడు రా జా.

ఉన్నట్టుండి "పోనీ నేన ఉద్యోగం మానేయ్యనా? నేను చాల సీరియస్‌గా ఆలోచిస్తున్నాను" అంది.

"ఆదేమిటి?" అన్నాడు రాజా మొదటి సారిగా గొంతులో చలనం చూపిస్తూ.

"అబ్బే! ఎంత చెప్పినా ఆ ది ఉద్యోగం చేస్తుంటే మగవాళ్ళకి అట్టేనయిం చదుట లెండి. మీ సంగతి కాదు నే చెప్పేది. మ నేద్దామా అని ఆలోచిస్తున్నాను."

సుధని తీరిగ్గా చూడగానే ఆ ు వదనంలో గూడుకట్టుకున్న విషాదం అతని ి అర్థమైంది.

"ఇలా దగ్గరగా రా - ఓ మాటచెప్పాలి" అన్నాడు.

దగ్గరగా వచ్చి ఎదురుగా ని ్చుంది సుధ.

...పెదవులు విడిపించుకుని ఇలాటి పోకిరీ పనులు చేస్తే గడుసుతనమని పిం చుకుంటుంది కాని - "అని వూరుకొంది. అతని చిలిపి చేష్టలకు నవ్వుకుంటూ.

"ఉద్యోగం మానేస్తానన ం లాంటి మాటలన్నావంటే ఇలాటి ోకిరీ పనులే చేయాలి మరి."

ఆమె గుండెలో ఓ మధుర త ంగం పొంగింది. 'అయితే తప్పకుండా అలాటి మ ాటలంటాను' అనాలనిపించి, మధురమైన లజ్జ తో తనలోనే నవ్వుకుంది.

"తలనొప్పిగా వుండి అలా వు న్నాను సుధీ! ఇంకేమీ కాదు" అని అత న్నా ఆమె విశ్వసించలేకపోయింది. వంట్లో వుండకపోతే అతని తరహా వేరుగా వుంటు ది. తనకి తెలుసు.... అతడు తన ఆలస్యా కి మధనపడి, చిరాకుపడ్డాడు.

ఇలాటి విషయాలే కొన్ని త ర్వాత రెండు, మూడు నెలల్లో ఆమెకు అమితమై న విషాదాన్ని ప్రసాదించాయి.

...ఆ రోజు సినిమా హాల్లో వెంకటేశం కనిపించాడు. ఎంతకాలానికి? చదువుకునే రోజుల్లో తన శ్రేయస్సును కోరిన నిజమైన స్నేహితుడు. ఆమెను తలపని తలంపుగా, కలుసుకున్న ఆనందం అతని వదనంలో ద్యోతక మవుతోంది. రాజాను పరిచయం చేసింది. కాని వెంకటేశం ముక్తసరిగా రాజాను పలకరించి. తనతోనే పాత విషయాలు మాట్లాడుతుంటే ఆమెకు అదోలా అనిపించింది. రెండు నిముషాలు చూసి రాజా నే టిక్కెట్లు తీసుకొస్తా' అని వెళ్లిపోయాడు. అతడు వెళ్ళిన వేపే చూస్తూ పరధ్యానంగా వెంకటేశం కబుర్లు వింటోంది. రాజా టిక్కెట్లు తీసుకొని, దూరంగా సిగరెట్టు కాల్చుకుంటూ, 'శాంపేన్' మీద దృష్టిపెట్టి నిల్చున్నాడు. సుధ మనసులోనే వెంకటేశం మీద విసుక్కొంది. కాని చాలా కాలానికి కనబడిన తనతో, పాత విషయాలే చెపుతూ, అమాయకంగా తన బాగోగులు ప్రశ్నిస్తున్న వెంకటేశాన్ని చూసి, మరుక్షణంలోనే ఆమె మనసు ఆర్ద్రమైంది.

సినిమాహాల్లో కూచుని కూడా రాజా మీదుగా మంగి తనతో కబుర్లు సాగిస్తున్న వెంకటేశాన్ని కోపగించుకోవాలో, లేక అతని అమాయకతను భరించాలో ఆమె తేల్చుకోలేకపోయింది. కొంతమందికి అంత తెలివిదేమిటో? ఇక రాజాను చూస్తే తనకేం సంబంధం లేనట్టు, నిశ్శబ్దంగా సినిమాలో మునిగిపోయినట్టు కూచున్నాడు. కాని అతని తీరు ఆమెకు అర్థమైంది. గంభీరమైన ఆ మనసు బాధపడుతోంది. సరదాగా గడపాలనుకున్న ఆ సాయంత్రం మూగబాధతో నిండింది.

ఆ రాత్రి రాజా మౌనం ఆమెను చిత్రహింసకు గురిచేసింది.

...మరోకసారి శర్మ వచ్చాడు ఓ సాయంకాలం. అతనికి ఎంత ధైర్యం వుండాలి మళ్ళా రావడానికి! అభిమానం ఉన్నట్టు లేదు. ఇంటికి వచ్చినవాణ్ణి వెళ్ళమని ఎలా చెప్పగలదు తను అతని రాక ఆమెలో సెగలు రేపుతోంది అంతే. సహించి కూర్చుంది - ఇంతలో రాజా వచ్చాడు. అతన్ని చూడనట్టుగానే తనతో సంభాషణ సాగిస్తున్న శర్మకుత్సితాన్ని ఆమె ఇక సహించలేకపోయింది.

అతని మాట మధ్యలోనే లేచి, రాజా గదిలోకి వెళ్ళి, కాఫీ ఇచ్చి అక్కడే కూచుం పదినిముషాలు దాటాయి.

ఆయన నీ కోసం చూస్తున్నట్టున్నారు. వెళ్ళిరా బాగుండదు. నేను స్నానం చేస్తాను' అన్న అతని మాటల్లో వ్యంగ్యం ఎంతవరకూ వుందో అని ఆమె తెల్లబోయింది. రాజా లేచి టవల్ తీసుకుని వెళ్ళిపోయాడు.


"సుధగారూ! మీకో తమాషా చెప్తాను రావాలి మీరు" అని శర్మ అరుస్తున్నాడు అక్కడనుండి.


తనతో చాలా పరిచయమున్నట్టు రాజాకు కనబడాలని అరిచే శర్మ కుత్సితం కంటే రాజా తీరే ఆమెను ఎక్కువగా గాయ పరిచింది. ఆ సాయంత్ర మంతా 'బోర్' చేసి మధ్యలో వచ్చిన రాజాను లెక్క చేయనట్టు సంభాషణ అంతా తనతోనే నడిపిన శర్మ వక్రబుద్ధిని ఆమె ఓర్చుకోలేక అతను వెళ్ళాక దిగాలు పడి కూర్చుంది. దానికి తోడు ఆ రాత్రి అంటీ ముట్టనట్టు వ్యవహరించిన రాజా ధోరణి ఆమె భరించ లేకపోయింది.

మర్నాడు రాజా "వచ్చే ఆదివారం 'ఢిల్లీ' వెళ్దామా? నీకు తీరుబడేనా?" అన్నాడు రాజా.

"అలాగే" అంది, అతను ప్రశ్నించిన తీరు ఆలోచిస్తూ.

అంతా సిద్ధం చేసుకున్నాక ఆ ఆదివారం పరీక్షకు వెళుతూన్న విద్యార్థులకు ప్రయివేటు క్లాసు పెట్టవలసి వచ్చింది. సులభంగా వదిలించుకోలేని తన ఉద్యోగ ధర్మాలు, తమ 'పిక్నిక్'ని పాడుచేయటమే కాకుండా రాజా






ప్రవర్తనా క్రమాన్ని కూడా మార్చాయి. అతని నిశ్శబ్దమైన ప్రవర్తన ఆమెకు ముల్లు గుచ్చుకున్నట్టుగా వుంది.

"ఎన్నో చెప్తారు. ఏదో ఊహలతో సంస్కారవంతులమని అనుకుంటారు. అలాటి చిన్న విషయాల్లో రాజాలాటి వ్యక్తి ఇలా అయిపోతూంటే, ఆ జాతికసలు మా పురోభివృద్ధి నిజంగా ఇష్టం లేదేమో? లేక నాలోనో, నా ఆలోచనా క్రమంలోనో తప్పు ఏమైనా వుందా" అని వ్రాసుకుంది డైరీలో ఆ రాత్రి సుధ.

... ఆ శలవల్లో బొంబాయి వెళ్ళారు. రాజా కూడా ఆ ప్రయాణానికి చాల ఉత్సుకత చూపించాడు. ప్రయాణమంతా అతడు అతి ఉత్సాహంగా వున్నాడు. అతని మృదువైన ప్రకృతి, వెన్నెల లాటి ముక్కువ చూసి సుధ మనసంతా ఆహ్లాదంతో నిండింది.

స్టేషన్ కు సుమిత్ర, మూర్తీ వచ్చారు. రాత్రి భోజనాలయాక మగవాళ్ళ నిద్దర్నీ డ్రాయింగు రూములో విడిచి, స్నేహితురాండ్రిద్దరూ వరండాలో చేరారు. వెన్నెల నిండిన ఆ రేయి సుధని వేళాకోళం చేయడమే తన పని అన్నట్టు మాట్లాడుతోంది సుమిత్ర.

"అతనికి చంటి పాపలంటే ఇష్టమన్నావ్ మరి అతని కోరిక కూడా తీర్చేట్టున్నావా?" అంది సుమిత్ర సుధని చూసి నవ్వుతూ.

"ఏవిటీ మరీను! మరీ చిన్నపిల్లవయి పోతున్నావు సుమీ".

"బాగుంది. పైగా నేను చిన్నపిల్లనయి పోతున్నానా? అయినా అంత పిల్లాడిలా నీకొంగు పట్టుకు తిరుగుతాడేంటీ? నీవు మరీ అలా వెంట తిప్పించుకోడం బాగుండదు సుమీ"

"ఈ మగవాళ్ళు ఎంత కొంగుపట్టుకున్నట్టు వున్నా, వాళ్ళ మనసుల్లో ఏముందో ఎవరికి తెలుస్తుందిలే"

"అందరిమాటా ఎందుకు? అతని చూపులు చూస్తేనే తెలుస్తుంది నీ మీది యిష్టం. పువ్వులతో పూజిస్తున్నట్టుండే ఆ చూపు నీకు తెలియదూ?"

"ఊ" అంది సుధ చిరునవ్వుతో

"రాజా లాటి వాడు దొరికాడు కాబట్టే ఎన్ని చిరునవ్వులయినా కురిపిస్తావ్! నిజంగా మీ అన్యోన్యం చూసి నా మనసెంత ఆనంద మయమయిందో నీకెలా చెప్పను సుధీ" అంది సుమిత్ర కంఠంలో నిజాయితీ ఉట్టి పడుతూండగా.

"ఈ మా చిరునవ్వులు చూసి సహించడం చుట్టూవాళ్ళకెంత కంటకమో నీకేం తెలుసు?' అంది సుధ పక్కకు తిరిగి.

"ఏం? ఏం జరిగిందేవిటే?"

శర్మ రావడం- అన్నీ చెప్పింది.

"సుఖంగా వుంటే వాళ్ళ కసలు అంత అసహనమెందుకో తెలిస్తే నాకు కొంచెం చెప్పవూ?" ఆమె గొంతులో ధ్వనించిన దీనమైన అర్థింపుకు సుమిత్ర ఉలిక్కిపడింది.

"అదేవిటే పిచ్చిపిల్లా! నీలాటిదే దిగజారిపోతే ఎలా? మనం పై చదువు చదువుకుంటామన్నప్పుడు ఇంట్లో ఎన్ని కన్నీళ్ళు, చుట్టూ అమ్మలక్కలు ఎన్ని గుసగుసలు మనం నెట్టుకొచ్చి ముందుకు పోవాల్సి వచ్చిందో నీకు జ్ఞాపకం లేదా? అన్నీ అధిగమించి యిప్పుడీ దిగులేందుకు?"

"సంస్కారం చదువూలేని ఆడవాళ్ళ అజ్ఞానానికి నేనంతగా పట్టించుకోను. సంస్కారవంతులమని విర్రవీగి తిరిగి ఈ మగవాళ సంగతే నాకు అంతుబట్ట కుండా వుంది".

"శర్మ లాంటి వాళ్లను పట్టించుకోకుండా వుండాలి సుధీ! అది తలుచుకొని ఈనాడు బాధపడితే ఎలా? అయినా రాజాలాంటి సజ్జనుడే నీ వాడయ్యాక నీవింకా ఆ పిచ్చి కూతలుపట్టించుకోవడమేమిటి?" అంది, సుధ నడుంచుట్టూ ఆదరంగా చెయ్యివేస్తూ.

స్నేహితురాలి సాదరమైన అనునయం సుధను కదలించి వేసింది. పక్కకి తిరిగి దూరంగా చూస్తూ కూచుంది.

"ఎన్ని చెప్పినా ఈ మగవాళ్లకు వాళ్ళతో సమానంగా మనం ఉద్యోగం చేయడం యిష్టముండదనుకుంటాను."

"ఎవరో అనుకుంటే నీకెందుకు ?" అంటూ సుమిత్ర, ఆమె వదనాన్ని చేతుల్లోకి తీసుకొంది.

తెల్లబోయింది. సుధ చెంపలమీద కన్నీళ్ళు ఆమె చేతినంటాయి.

"ఛీ! అదేవిటి సుధీ! ఎన్నో అనుకుంటారు. వాళ్ళనందర్నీ లెక్క చేయొద్దని ఎన్ని మాట్లు చెప్పాలి? పోనీ రాజాచేత చెప్పించనేవిటీ?" అంది నవ్వుతూ, ఆమె దిగులుపోగొట్టాలని.

సుధ ఏం మాట్లాడలేదు.

"చెప్పవేం? రాజాకు 'రికమెండ్' చేయనా?"

"ఇంకొకళ్ళయితే నేనెందుకంత పట్టించు కుంటాను? పైవాళ్ళయితే బాధపడ తానేమోగాని, కావలసినవాళ్ళ సంగతి తల్చుకుంటేనే కన్నీళ్ళు తిరిగాయి" అంది కన్నీళ్ళు తుడుచుకుంటూ.

సుమిత్ర ఆశ్చర్యంగా చూసింది.

"అన్నీ తెలిసినవాడు. అంతకన్న ఉన్నతుడు నాకుతెలిసిన వాళ్ళల్లో లేడు. మనసు నవనీతం. అటువంటి వ్యక్తే నా ఉద్యోగ ధర్మాలు, నాకు ఇష్టమైనవి అక్కర్లేనివి స్నేహాలు నన్ను చుట్టు ముట్టితే - మనసులో ఏ మూలో బాధవతున్నాడని తెలిస్తే నాకెంత అయోమయంగా వుంటుంది? అందుకే నాకు అనిపిస్తోంది. మనం పెంచుకున్న ఉద్దేశాలు, వాళ్ళు చెప్తున్న సంస్కార వాదాలు - వీటన్నిటికి సరియయినపునాదులు లేవేమోనని! అతని ముఖభావం చూశాక నాకేమనిపించిందంటే, వాళ్ళు పెంచుకున్న అభిప్రాయాలు ఈ నాగరికతా ప్రలోభంలో పడి చెప్పినవే కాని వాళ్ళ ఆలోచనా క్రమంలోని అసలు నిజాలు కావేమోనని" అని పూరుకుంది సుధ.

. అంతావిని, కాసేపటికి తేరుకొని "రాజా అలా అయేడంటే నాకు నమ్మకం కుదరడం లేదు సుధా" అంది మెల్లగా సుమిత్ర.

"అదే నేననేదీను! అంత ఉన్నతుడే ఇలా ఉన్నాడే - అని తలుచుకున్నప్పుడే నాకు ఆపుకోలేనంత వ్యధ కలుగుతుంది. అప్పుడే నిజమైనదేదో లోపించిందని పిస్తుంది. నా చదువు ఉద్యోగం అన్నీ తెలిసి నాకు ప్రోత్సాహమిచ్చి, నువ్వే కావాలని హృదయ మంతటితోనూ కోరి తన దానిని

చేసుకున్నప్పుడు కూడా - అతనన్నీ ఆలోచించుకోలేదా? ఆరోజే న అతనికి తెలీదా అని?"

సుమిత్రకు ఏమనాలో తోప్పున తట్టలేదు. "నీదంతా ఉట్టి అనుమానమేమో? అంది చివరకు.

"అన్ని సందర్భాలలోనూ అలా వున్నాడని కాదు. అతనితో అతని స్నేహితులెందరో ఇంటి కొచ్చేవారు. కాని ఒక్క సందర్భంలో అతను మధన పడేవాడు. అయినా రాజు సంగతి నాకు తెలీదా? అతను ఎప్పుడు బాధపడు-తున్నాడో తెలుసుకోలేనా?"

"ఏమయినా అన్నాడా?" అంది సన్నగా సుమిత్ర, ఆ ప్రశ్న అడగొచ్చా అని సంశయిస్తూ.

"అదే గదా నన్నింత బాధించేది. అతడు మనసులో దాచుకుని బాధపడుతున్నాడని తెలిసే నాకెంత విషాదం పైకి చెప్పడానికి వాళ్ళు పెంచుకుంటూన్న సంస్కారం ఒప్పుడుగాదా?"

"పోనీ నువ్వే అంతా చెప్పకూడదా?" అంది సుమిత్ర.

ఓ నిముషం ఊరుకుని "నాకిష్టం లేదు. నేనేం చేశానని చెప్పడం? నాకేం తెలియదు. నేను చాలా మంచిదాన్నని చెప్పనా?' నాకు అలా చాతకాదు. 'నేనే పాపం ఎరుగను. నన్ను క్షమించా నండి' అని నాయకుని వెడద ఉరముపై తలవాల్చడానికి ఇదేమైనా కథా? నేను కథానాయకినా? అసలు అది పద్ధతి కాదనిపిస్తుంది నాకు" నిశ్చయంగా అంది సన్నగా నవ్వుతూ.

"అదీ! అలా నవ్వితే చూడాలి మా సుధ అందాలు ఎంత చిన్న విషయానికెంత బాధపడ్డావే? నాకింకా అనుమానమే - తనే మనుకోకపోయినా నువ్వే అనవసరంగా బాధపడ్డావని"

"అదే నిజమయితే నాకింక వేరే ఏం కావాలి?"

"ఏం కావాలా? చెప్పనా?' అని, నెమ్మదిగా "రాజు" అని సుధ చెవిలో ఊది, "సరేలే, మా 'వాని' లేచినట్టున్నాడు. పాలు పట్టాలి" అంటూ సుమిత్ర లోపలికి దారి తీసింది సుధతో.


ఆ తరువాత ఇరవై రోజులు సంతోషంగా హాయిగా గడిచిపోయాయి.

ట్రెయిన్ ఎక్కించి "ఉత్తరం రాయివెళ్ళగానే, అతని ధ్యాసలో మర్చి పోకేం? అనవసరమైనవన్ని ఊహించుకొని బాధపడకు" అందిసుమిత్ర.

ఆ వెళ్ళడం అత్తవారింటికి వెళ్ళి తిరిగి వచ్చారు.

రెండు నెలలు గడిచాయి.

ఆ సాయంత్రం రాజు చెప్పాడు... మూర్తి ఉత్తరం రాశాడని.




"ఏవిటి విశేషాలు"? అంది సుధ.

"ఇన్నాళ్ళనుండి నువ్వు ఆవిడకు ఉత్తరం రాయలేదటగా! అంతలా ఎవరిని చూసుకుని మరిచిపోయిందో ఈసారి 'ఆవిడకు రాయమన్నారుట"

"రాయాలనుకుంటూనే మర్చి పోయాను ఏదోకాలేజి వర్కులో వీలులేక పోయిందని రాయండి ఆయనకు."

"అంతేనా? శ్రీవారి సాహచర్యంలో మిగతావి జ్ఞాపకం లేవని అంటావేమోనని ఆశించానే" అన్నాడు ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"అది ఇంకోళ్ళకు వ్రాసుకోవడం మెందుకు? నే నెప్పుడో అది లోపల వ్రాసుకుని పదిలంగా దాచుకున్నాను" అంది సుధ. తన హృదయాన్ని స్పృశించి అతన్ని లాలనగా చూస్తూ.

"ఏదీ!ఎక్కడ నే చూడవచ్చా" అంటూ ముందుకు వచ్చిన రాజు కొంటె తనానికి ఆమె సిగ్గుపడి "అది మీరు చూసినా అర్థం కాదులెండి. నా హృదయానికి తెలుసు" అంటూ నవ్వి. అతని చేతిలోని చీరచెంగు మృదువుగా విడిపించుకొంది.

ఇంటికొచ్చాక ఆమె మనసు తేలికగా, అతి మనోహరంగా వుంది. ఆరోజు కాలేజీలో శర్మ, వెంకటరెడ్డి తనని గురించి అల్లుతూన్న కథలు విని ఆమె మనసంతా కలత బారింది. బొంబాయి నుండి వచ్చిన కొత్తలో. రాజు ఊళ్ళో లేడని తెలిసి, ఆ రోజు రాత్రి కబుర్లు చెప్పడానికని వచ్చిన శర్మతో, ఓ పావుగంట పోయాక, "ఏదైనా మాట్లాడవలసివస్తే, అవసరమైతే నేనే కబురు చేస్తాను. అనవసరంగా మీరు రావద్దు" అని నిష్కర్షగా చెప్పినప్పటినుండి, అతడు పగపట్టినట్టుగా వ్యవహరిస్తున్నాడు.

......రోజులు గడచి పోతున్నాయి.

ఆ రోజు రాజు ముభావం ఆమె కర్థంకావ లేదు. అతని ప్రతి కదలికా తెలిసిన సుధ ఈ రోజు అతడెందుకో బాధపడుతున్నాడని గ్రహించింది. మర్రోజు ఆదివారం పొద్దుటే కాఫీ తాగి, 'పనుం'దంటూ వెళ్ళిన మనిషి ఒంటిగంటకు తిరిగివచ్చాడు. మొహం, చెవులు ఎండలో తిరిగినట్టుగా చెప్తూ, ఎర్రగా వున్నాయి. మళ్ళా సాయంత్రం 'రామం దగ్గరకు వెళ్ళాలి' అంటూ వెళ్ళిపోయాడు.

పొద్దుట నిజమయిన పనిలేదనీ ఇప్పుడు రామం దగ్గరకు వెళ్ళలేదనీ తెలుస్తూనే వుంది. ఉన్నట్లుండి ఆమెకు తట్టింది - నిన్న సాయంత్రం ఆ ఉత్తరం చూసినప్పటినుండి అతనలా వున్నాడని.

అతడు రాత్రి వచ్చేసరికి పదకొండు దాటింది. వస్తూనే "ఇంకా మేలుకునే వున్నావా సుధీ! అనుకోకుండా రామంతో పిక్చరుకు వెళ్లాను" అన్నాడు.


అతడు చెప్పిన పిక్చరు మొన్ననే వెళ్లిపోయిందనీ ఆమె 'స్టాఫ్ రూం'లో విన్నది.

ఆమె ఆదరంగా అతన్ని చూస్తూ "భోజనం చేద్దాం" అంది.

భోజనం చేసి పక్క నముల్తూ "నిన్నటి నుండీ నాకేమిటోలా వుంది సుధీ. బాగుండ లేదు" అన్నాడు.

అమాయకంగా వాడిపోయి వున్న అతని వదనం చూసి ఆమె మనసంతా ఆర్ద్రతతో నిండింది. అలసి నిద్రతో తూగు తూన్నట్టున్న అతని కళ్ళల్లోకి చూస్తూ "నిద్రపొండి - విశ్రాంతి మంచిది. నే జోకొడతాను. ఏం?" అంది లాలనగా చూస్తూ. అతని నుదురు తాకుతూ.

అయిదు నిముషాల్లో, ఆమె చేతుల్లో




చేతిలో వుంచుకొని, చంటిపాపలాగా అతను నిద్రపోయాడు.

ఆ రాత్రి ఒంటిగంటకు సుమిత్రకు ఉత్తరం వ్రాస్తూ వుంది సుధ.

"....నువ్వారోజున నేనూరికే అను మానపడి బాధపడుతున్నానన్నావ్ కదూ? నిజంగా నాది అనుమానమే అయి, అది జంకాక పోతే, నాకింకేం కావాలి అన్నానా న ను.

కాని అలా మమ్మల్ని మా జోలికి వదలరుగదా. నిన్న సాయంత్రం నుం డీ రాజా అదోలా వున్నాడు. ఆ ఆదివారమంత ఇంట్లో లేడు. ఈ సాయంత్రం అతను బ యటకు వెళ్ళిపోయాక, నిన్న వచ్చిన ఉత్తరం చూసినప్పటి నుండీ అతనలా వ న్నాడని తట్టింది. 'నిన్న ఎక్కడ నుండి ఉత్తరం' అంటే 'ఇంటి దగ్గర నుండి విశేషా ం లేవు' అన్నాడు. కాని ఈ సాయంత్రం ఆ లోచిస్తే నాకు నమ్మకం కలగ లేదు. ఆ వచ్చి ఉత్తరం చూడాలనిపించింది. నిన్న విప్పి అతడి 'పేంటు' జేబులోనే వుంది ఉత్తరం. ఉండలా చుట్టవేశాడు దాన్ని. చూడాలని వున ్న 'అతని ఉత్తరం గదా' తప్పని పించింది. కాని ర్మ రాత తెలుస్తూనే వుంది. రాజా స స్కారం చుట్టుపక్కలవాళ్ల స్థాయిమిం కుండా యెన్నిచేయాలో అన్నీ చేశాడు శర . రాజా బాధకు కారణం తెలుసు కోవాలన్న ఆత్రుత హెచ్చయి ఆ ఉత్తరం చదవవలసి చ్చింది. నామీద ఎన్ని అభియోగాలయితే చేయ చ్చునో అన్నీ వున్నాయి. ఉత్తరం చి రన 'మీ శ్రేయోభిలాషి' అని వదిలేశాడు శర . అంత 'హితేషి' నా మీద రాసిన అభియోగా లు చూస్తే నాకే ఆశ్చర్యమైంది.... అన్ని కల్పనలు ...వాడు ఎలా చేయగలడా అని?

ఈ రోజంతా గమ్యం లేకుండా తిరిగి ఇప్పుడే వచ్చాడు రాజా. నా చేతులు పట్టుకుని ప్రశాంతంగా నిదుర పోయాడు. అంత మమతతో విశ్వాసంతో నిదురలో కూడా నా చేయి వదలని అతని నుండి తప్పించుకోడానికి కారణం - నీకే ఉత్తరం వ్రాద్దామనే.

కొద్ది కాలం నుండి నాకనుమానంగా వుండి పోయిన ఓ విషయం నాకు ఈ రోజే నమ్మకంగా తెలిసింది. నా మనసెంతో తేలికయింది.

ఏవిటో చెప్పనా?

మా పెళ్ళికి ముందు, అతని తల్లి దండ్రులు పెళ్ళయిన తర్వాత ఈ కొత్తకు ఇమడగలరా అని మథన పడ్డాను. నవీన జీవితావసర పరిస్థితులలో వాళ్ళు ఎక్కడో వుండి, మేమిక్కడ స్థిరపడి పోయాము. నేను అనుమానించిన ఆ 'అడ్డు' నేనేనాడు అనుభవించలేదు. ఆ పరిస్థితులూ కుటుంబ వ్యవస్థ ఇలా మారిపోవడంలో నేను ఊహించిన దానికి ఆస్కారమే లేక పోయింది.

కాని కొత్తపద్ధతుల్ని అవలంబిద్దామని ముందుకు అడుగు వేయాలనీ, కొత్తసమాజానికి బాటలు వేద్దామనుకునే ఈ నవీన యువ సంస్కారుల మనసుల్లోనే, వాళ్ళు చెప్పేటంత, నమ్మేటంత సంస్కారానికి నిజమైన పునాది లేదని నాకీనాడు నమ్మకంగా తెలిసి వచ్చింది. రాజా లాటి ఉన్నతుడే అలా అయేడంటే వేరే ఇంకేం చెప్పాలి; నా స్నేహాన్ని, సాహచార్యాన్ని, ప్రేమనీ మనసారా కాంక్షించాడు. నా ఉద్యోగాన్ని మనస్ఫూర్తిగా కొనసాగ నీయాలన్నాడు. అతనుగా తన స్నేహితులను ఎందరినో పరిచయం చేశాడు. పార్టీలకు, పిక్నిక్‌లకు వెళ్ళాం. కాని.... కాని...వీటి వెనుక ఎక్కడో బలంగా నిలిచి పాతుకుపోయిన ఆ అభిప్రాయాల్లో ఆట్టే, మార్పురాక, మనసులు నిజమయిన మార్పుకు తట్టుకుని హర్షించి, వ్యవహరించ లేక పోతున్నాయి.

అది రాజాకే పరిమితం కాదనీ వాళ్ళందరూ కూడా ఆస్థాయిని అందుకోలేదనీ తెలిశాక. నా మనసెంతో జాలితో నిండింది.

పాలరాయిగా స్పష్టంగా మెరిసే ఈ నిజం వ్యక్తి పరంగాదనీ, సమాజమంతటా అల్లుకుందని తెలిసింది.

అందుకే నా కీనాడు ఈ మగవాళ్ళని చూస్తే అమితమైన జాలిపుట్టుకొస్తోంది. 'ఏమి మగవాళ్ళు!' అన బుద్ధివేస్తోంది.

రాజాలాటి నిజమైన సంస్కారి ఆ ఉత్తరం చదివి అరాయించుకోడానికి ఒకటిన్నర రోజులు ఊరంతా తిరిగి, నన్ను వెతుక్కుంటూ వచ్చి, పైన దొరకని శాంతి నా స్పర్శలో పొంది, నా వడిలో సుఖంగా నిదురించాడు.

నేనే ఆర్టిస్టునైతే కొత్త పద్ధతిలో పరిశ్రమించి సృష్టించిన ఓ కొత్తరకం గులాబీని, వదనంలో ఎన్నో ఆశయాలు ప్రతిఫలించగా ఆ పుష్పాన్ని అందుకోబోతున్న యువకుడు ఆ అందుకోడంలో, క్రొత్త సృష్టిలో అనంతంగా వచ్చిన ముళ్ళు గుచ్చుకుంటూంటే, చూసి బాధపడుతూ ఆ గులాబీ నవీనతను, సౌమ్యతనూ, మృదుత్వాన్ని, మాధుర్యాన్ని గుర్తించి వదలకుండా, ఎటూ తేలని మనసుతో మథన పడుతూ ఉన్నట్టు' జాలిగొలిపే సంస్కారి' అన్న మకుటంతో చిత్రించి వుండేదాన్ని.

కాని నాకు 'ఆర్టు' ఏం వచ్చును?

కనుక నిజ జీవితంలో ఇది అర్థం చేసుకొని, ఆ కళని జీవితంలో పొదిగి నిండుగా,హాయిగా జీవించాలని ఆశిస్తున్నాను, కళ ప్రయోజనం విశిష్టమైన, సుస్పష్టమైన, కాంతి పథంలో నడిపించే జీవితమేగదా.

అందుకే నేను 'ఆర్టిస్టును' కాదని నాకీనాడు, విచారం లేదు."

ఉత్తరం పూర్తిచేసి రాజాదగ్గర కొచ్చింది నా 'పిచ్చిరాజా' అనుకుంటూ, నిదురలో నుదుటిమీదకు జారిన అతని జుట్టు మృదువుగా దిద్ది, అతడు ఎంతో మమకారంతో ఫొటో కట్టించిన 'మర్ఫీపాపాయిని' చూస్తూ 'ఎలా చెప్పాలి? నాకింత సిగ్గుగా వుందేవిటి అతన్తో చెప్దామనుకుంటే' అనుకుని, మనసెందుకో ఆనంద ప్రపూర్ణమయి, అతని పెదాలు యెంతో కాంక్షతో ముద్దిడుకొంది.

పెదవులపైన ఆ స్పర్శే అతనిలో అమృత వాహినులు నింపినట్టు అతడు పులకరించి, ఆ నిద్దుర మైకంలోనే ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

అతని కౌగిలిలో సుధ వొదిగింది. అతని శరీరమంతా అమృతమే నిండింది.

*(1964 ఫిబ్రవరి జ్యోతి నుంచి)*